31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి,మల్లాపూర్, ఫిబ్రవరి 12 :** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాఘవపేట గ్రామంలో ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 30లక్షలతో నిర్మించే సంఘ భవనాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం గ్రామంలోని పెద్దమ్మతల్లి జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేకపూజలు చేపట్టారు.ఎంపీడీవో శ్రీకాంత్, సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి మోహన్, నాయకులు దేవా మల్లయ్య, బైరి రవి పాల్గొన్నారు.



# నేడు ప్రజా తీర్పు





**బయటపడనున్న మున్సిపోల్స్ అభ్యర్థుల జాతకాలు**

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేడే**

**అందరిలోనూ ఉత్కంఠ**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ :** హుజురాబాద్ మున్సిపోల్స్ పై ప్రజా తీర్పు నేడు వెలువడనుంది. మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలు నేడు బయటపడనున్నాయి. నేటి ఉదయం ఏడు గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ప్రారంభం కానుంది. బుధవారం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. హుజురాబాద్ లో 30 వార్డులు ఉండగా -2లో

**విజయోత్సవ ర్యాలీలు**

## పూర్తిగా నిషేధం

- **450 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**
- **ఓట్ల లెక్కింపు సందర్భంగా నేడు 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు**
- **ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికే మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి**
- **ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 450 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఓట్ల లెక్కింపు కేంద్రమైన ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కాలేజీ వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కలిసి పరిశీలించారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత -2లో

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు**

## సర్వం సిద్ధం

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 12 :** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబందించి జిల్లాలోని 5 మున్సిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియ కేంద్రాన్ని ఎస్.కె.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయగా ఈ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ ఏర్పాట్లను, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కౌంటింగ్ టేబుళ్ల అమరికపై అధికారులతో చర్చించారు. సిబ్బందికి కేటాయించిన బాధ్యతలపై -2లో

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు**

## పటిష్ట బందోబస్తు






- **450 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు**
- **ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 12:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు మొత్తం 450 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు -2లో

### విజయోత్సవ ర్యాలీలు

# పూర్తిగా నిషేధం

**మొదటి పేజీ తరువాయి....** నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ నేడు ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించ కూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన ఎస్ఎన్ఆర్ డిగ్రీ కాలేజీ పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు ప్రజా తీర్పు

**మొదటి పేజీ తరువాయి....** 143 మంది పోటీ చేశారు. 34,455 మంది ఓటర్లకు గాను 27,498 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.80 శాతం ఓటింగ్ నమోదు అయింది. కౌంటింగ్ కోసం జూనియర్ కళాశాలలో ఐదు హాళ్లను సిద్ధం చేశారు. వార్డుల వారీగా 30 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించారు.

**రక్తి కడుతున్న రాజకీయం**

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీపడ్డారు. డబ్బు, మద్యం తో పాటు ఓటర్లకు తాయిలాలు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ప్రజా తీర్పు పై ఉత్కంఠ నెలకొంది. విజయం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రధాన పార్టీలు బి ఆర్ ఎస్, అధికార కాంగ్రెస్ కాచుకుని వేచి చూస్తున్నాయి. హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. కొన్ని జనరల్ వార్డుల్లో కూడా ఎస్సీ అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి కైవసం చేసుకునేందుకు కూడా అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. గెలిచిన తమ అభ్యర్థులను కాపాడుకునే వ్యూహం రచించాయి. గెలిచిన వారిని తమ క్యాంపులకు తరలించే యత్నాలు చేస్తున్నారు. ఏ పార్టీకి మెజారిటీ రాని పక్షంలో.. పార్టీ జంపింగ్లు, అభ్యర్థుల కొనుగోళ్లతో.. రాజకీయం మరింత రక్తి కట్టనుంది. పట్టణ ప్రజలందరి దృష్టి మునిసిపల్ ఎన్నికల ఫలితాలపైనే కేంద్రీకృతమై ఉంది.

డబ్బులు తీసుకున్నారు..

**ఓట్లు ఎటు వేశారో?**

మునిసిపల్ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు ఓటర్లకు పంపిణీ చేసారు. అయితే ఏ మేరకు డబ్బుల పంపిణీ ప్రభావం చూపుతుంది? అనే అంశంపై విస్తృతంగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అభ్యర్థులు అందరూ పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసారు. ఓటర్లు సంతోషంగా నవ్వుతూ తాయిలాలు అందరు అభ్యర్థుల వద్ద స్వీకరించారు. కానీ ఎవరికీ ఓటేశారనేది ఇప్పటికి చెప్పడం లేదు. పార్టీని చూసారా? అభ్యర్థుల గుణగణాలు చూసారా? లేక డబ్బులు ఇచ్చినవారికి ఓటేశారా? అన్నది లక్ష డాలర్ల ప్రశ్నగా మారింది. ఇదిలాఉంటే.. అభ్యర్థులు పోలింగ్ ముగిసినప్పటి నుండి ఓటర్లకు ఫోన్లు చేసి.. "మన వోట్లు ఓకేనా? వేసారా?" అని ఆరా తీస్తున్నారు. అయితే.. "మీకే వేశాం"అని అందరు అభ్యర్థులకు చెప్తున్నారు. దీంతో అయోమయం నెలకొంది. గెలుస్తామా? లేదా? అనే అనుమానాలు అభ్యర్థులను వెంటాడుతున్నాయి. అడ్డగోలుగా డబ్బులు ఖర్చు చేసాం.. అయినా గెలుపుపై నమ్మకం రావడం లేదని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. శుక్రవారం కౌంటింగ్ జరగనున్న దృశ్య పోలీసులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు

# సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి....** మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఏజెంట్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతా ప్రమాణాలను అధికారులు తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజున సిబ్బంది సమయానికి హాజరుకావాలని సూచించారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు

# పటిష్ట బందోబస్తు

**మొదటి పేజీ తరువాయి....** ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక బివిఎన్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ రోజున చేపట్టాల్సిన భద్రతా చర్యలు, విధుల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో పనిచేయడం వల్ల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలకమైన దశ కావడంతో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్ హాల్ లోకి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, వారి ఏజెంట్లను మాత్రమే అనుమతించాలని స్పష్టం చేశారు. ఎలాంటి అనుమతి లేని వ్యక్తులను కౌంటింగ్ హాల్ లోకి అనుమతించకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. డిఎస్పిలు వెంకటరమణ, రఘు చందర్, సి.ఐ లు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా శక్తి.. భారత పురోగతికి పునాది

**సమాజ మార్పుకు మహిళా చైతన్యం**

**ఫిబ్రవరి 13...జాతీయ మహిళా దినోత్సవం**

భారతదేశ సామాజిక చరిత్రలో మహిళల పాత్రను, వారి సాధనలను, సమానత్వం కోసం సాగిన పోరాటాన్ని స్మరించుకునే ముఖ్యమైన సందర్భాలలో జాతీయ మహిళా దినోత్సవం ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రతి ఏటా ఫిబ్రవరి 13న జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా భారత సమాజం మహిళా శక్తిని గౌరవిస్తూ, వారి కృషి దేశ నిర్మాణంలో ఎంత కీలకమో గుర్తు చేసుకుంటుంది. ఈ దినోత్సవం కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, మహిళల హక్కులు, అవకాశాలు, సవాళ్లు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆలోచనకు ప్రేరేపించే వేదికగా నిలుస్తుంది. భారతదేశం వంటి వైవిధ్యభరిత దేశంలో మహిళల స్థానం, వారి పురోగతి, ఇంకా ఎదుర్కొంటున్న అడ్డంకులు ఇవన్నీ ఈ సందర్భంగా విశ్లేషించాల్సిన కీలక అంశాలుగా నిలుస్తాయి. భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా భావించే పరంపర ఎంతో పురాతనమైనది. వేదకాలంలోనే గార్గి, మైత్రేయి వంటి మహిళలు తత్వచింతనలో విశిష్ట స్థానాన్ని సంపాదించగా, మధ్యయుగాల్లో అనేక సామాజిక ఆంక్షలు మహిళల స్వేచ్ఛను పరిమితం చేశాయి. అయినప్పటికీ, భారత మహిళలు ప్రతి దశలోనూ తమ ప్రతిభను, పట్టుదలను చాటుతూ ముందుకు సాగారు. జాతీయ మహిళా దినోత్సవం ఆ చారిత్రక ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, సమాన హక్కుల కోసం జరిగిన ఉద్యమాల ప్రాధాన్యాన్ని వెలుగులోకి తీసుకొస్తుంది. మహిళా విద్య, ఆర్థిక స్వావలంబన, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలు సమాజ పురోగతికి ఎంత అవసరమో ఈ దినోత్సవం స్పష్టంగా తెలియజేస్తుంది. స్వాతంత్ర్య సమరంలో భారత మహిళల పాత్ర విశేషమైనది. సరోజినీ నాయుడు, అరుణ ఆసఫ్ అలీ, కస్తూర్బా గాంధీ వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్యానికి తమ వంతు కృషి చేశారు. వారి త్యాగాలు, నాయకత్వం మహిళల సామాజిక చైతన్యానికి దారితీశాయి. స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి పునాది వేసింది. అయినప్పటికీ, చట్టపరమైన సమానత్వం ఉన్నప్పటికీ సామాజిక వాస్తవికతలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విరుద్ధ పరిస్థితిని సరిచేయడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆధునిక భారతదేశంలో మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, వైద్యం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో అద్భుత విజయాలను సాధిస్తున్నారు. అంతరిక్ష పరిశోధనలో నుంచి కార్పొరేట్ నాయకత్వం వరకు మహిళల ప్రతిభ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ, ఉపాధి అవకాశాల విషయంలో ఇంకా అసమానతలు కనిపిస్తున్నాయి. లింగ వివక్ష, బాల్య వివాహాలు, గృహ హింస వంటి సమస్యలు సమాజానికి సవాలుగా మిగిలే ఉన్నాయి. జాతీయ మహిళా దినోత్సవం ఈ సమస్యలను బహిర్గతం చేస్తూ, పరిష్కార మార్గాలపై చర్చకు దోహదం చేస్తుంది. మహిళా సాధికారత అనేది కేవలం ఆర్థిక స్వాతంత్ర్యంతో పరిమితం కాదు; అది సామాజిక గౌరవం, నిర్ణయాధికారం, వ్యక్తిగత స్వేచ్ఛ, భద్రత వంటి అంశాల సమాహారం. మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కృషికి తగిన గుర్తింపు లభించడం చాలా సందర్భాల్లో కష్టసాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో జాతీయ మహిళా దినోత్సవం మహిళల శ్రమను, మేధస్సును, నాయకత్వాన్ని గౌరవించే సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. మహిళలపై ఉన్న మూఢనమ్మకాలు, సామాజిక పరిమితులను అధిగమించడానికి విద్య, చట్టపరమైన అవగాహన, సామాజిక మద్దతు అత్యంత అవసరం. ప్రభుత్వ విధానాలు మహిళా సంక్షేమానికి కీలకంగా మారాయి. స్వయం సహాయక సంఘాలు, మహిళా ఉపాధి పథకాలు, ఆరోగ్య బీమా కార్యక్రమాలు, బాలికల విద్యను ప్రోత్సహించే పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయి. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం కూడా ఒక ముఖ్యమైన ముందడుగు. అందుకే అవగాహన, పర్యవేక్షణ, సమాజ భాగస్వామ్యం కీలకం. మహిళలపై హింస, వివక్ష వంటి సమస్యలను నిర్మూలించడానికి కేవలం చట్టాలు సరిపోవు; సామాజిక దృక్పథం మారాలి. కుటుంబ స్థాయిలోనే సమానత్వ భావనను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు సానుకూల దిశానిర్దేశం చేయవచ్చు. పాఠశాల విద్యలో లింగ సమానత్వంపై అవగాహన కల్పించడం, మీడియా ద్వారా సానుకూల సందేశాలు పంపించడం, సమాజంలో ఆదర్శ మహిళల కథనాలను ప్రచారం చేయడం ద్వారా చైతన్యం పెరుగుతుంది. జాతీయ మహిళా దినోత్సవం ఈ దిశగా సమాజాన్ని ఆలోచింపజేసే వేదికగా నిలుస్తుంది. ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించడం అత్యంత అవసరం. మహిళల ఉపాధి అవకాశాలు పెరిగితే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా దేశ ఆర్థిక వృద్ధికి కూడా దోహదం చేస్తుంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం వంటి విభాగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. డిజిటల్ సాంకేతికత మహిళలకు కొత్త అవకాశాలను తెరుస్తోంది.

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్ 9440595494

# బీర్‌పూర్ మండలంలో అవమానీయ ఘటన

**-కులం కట్టుబాట్లతో... అంత్యక్రియలకు ముందుకు రాని గ్రామస్తులు.. పాడెను మోసిన మృతుని భార్య,కుటుంబ సభ్యులు**



**చురకలు విలేకరి,బీర్‌పూర్,ఫిబ్రవరి 12 :** బీర్ పూర్ మండలంలోని కందెనకుంట గ్రామానికి చెందిన ఏదుల రాజేశం బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా కులం కట్టుబాట్లకు శవాన్ని మోసేందుకు ఎవరు కూడ ముందకు రాకపోవడంతో చివరకు మృతుని భార్య, కుటుంబ సభ్యులే శవాన్ని పాడేపై మోసుకుని వెళ్లి దహన సంస్కరాలు చేసిన సంఘటన పలువురిని కలిచివేసింది. వివరాల్లోకి వెళ్లితే ఏదుల రాజేశం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని అంతక్రియల్లో పాల్గొనేందుకు కులబహిష్కర ణకు గురెన మృతుని బంధువు రావడంతో విషయం తెలుసు కున్న గ్రామస్తులు అతడు ఉన్నచోటుకు వెళ్తే కులపెద్దలు ఏమంటా రోనని భయంతో అంత్యక్రియలకు దూరంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో మృతుని భార్య, ఉడపడుచులు, మరో ఇద్దరు వ్యక్తులు పాడేను మోసుకునివెళ్లి అంతక్రియలు చేశారు.ఓమనిషి శనిపోయిన కులం కట్టుబాట్లు అంటు మానవతను మంట కల్పుతున్నారని పలువురు మండిపడు తున్నారు.ఈ సంఘటనకు సంబందిచి మృతుని కుటుంబ సభ్యులు పాడెను మోస్తున్న విడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. విషయం తెల్సుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ సర్పంచ్ కొమిరే నర్సయ్యతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు తెలిసింది.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

**-కార్మికుల ర్యాలీ నిరసన ధర్నా**
**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు : సుతారి రాములు**




**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 12 :**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన కార్మిక రైతు ప్రజా వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు గురువారం కోరుట్ల మెట్టుపల్లి డివిజన్ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మధ్యాహ్న భోజన కార్మికులు మున్సిపల్ కార్మికులు బీడీ కార్మికులు ఏఐటీయూసీ ఇతర జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మెరుపు సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరి స్తోందని ఆరోపించారు కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను పార్లమెంట్‌లో ఆమోదించారని తెలిపారు ఈ కోడుల వల్ల కార్మికుల సమ్మె హక్కు సామాజిక భద్రత సంక్షేమ పథకాలు వంటి హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు ఎనిమిది గంటల పని దినానికి బదులుగా 12 గంటలు పని చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని బ్రిటిష్ పాలన కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడాలని కోరారు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును పాటించాలని కాంట్రాక్ట్ కార్మికు లందరికీ శాశ్వత నియామకం కల్పించాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ మధ్యాహ్న భోజన ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు పీఎఫ్ గ్రాట్యుటీ బీమా సౌకర్యాలు కల్పించాలని కనీస పెన్షన్ రూ.9,000 అమలు చేయాలని బీడీ పరిశ్రమపై జీఎస్టీ పెంపు ప్రతి పాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ నెలలో జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో సమస్యలను పరిష్కరించకపోతే గతంలో మాదిరిగా చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి రాష్ట్ర నేత మహ్మద్ ఉస్మాన్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సరస్వతి సంగం పద్మ భాగ్య మున్సిపల్ వర్కర్స్ జిల్లా నేతలు గంగారం అశోక్ రమేష్ సాయి శ్రీకాంత్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.




# శివరాత్రి ఉత్సవాలకు శ్రీఅమరేశ్వరాలయం ముస్తాబు

**-నేడే పార్వతి పరమేశ్వరుల కళ్యాణం**



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 12 :** జగిత్యాల జిల్లా వెల్గ టూర్ మండల కేంద్రంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ సహితశ్రీఅమరశ్వర ఆల యం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యింది.ప్రతి యేడులాగే ఆలయంలో మూడు రోజులపాటు ప్రత్యేకఉత్సవాలు జరిపించడానికి ఆలయకమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ సందర్బంగా తేది13శు క్రవారం సుప్రభాతసేవ,అభిషేకం, బిల్వార్చన,ద్వజారోహణం,గోమాత, తులసి పూజ,గ్రామ దేవతార్చనలు, సమారోహణ అనంతరం,ఉదయం, 10.15నిలకు శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణం అన్నప్రసాద వితరణ, సాయంత్రం స్వామి వారి శోభయాత్ర నిర్వహిస్తారు.తేది14న,ప్రత్యేక పూజలతో పాటు ఇంటింటి జలాలతో స్వామివారికి అభిషేకాలు,జ్యోతిర్లింగపూజ,15న, మహా శివరాత్రి,నిత్యార్చనలు, మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయం నిశిపూజ నిర్వహిస్తారు.ఇట్టి కార్యక్రమా ల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## ఎస్ఐ నవీన్‌కుమార్‌ను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ నవీన్ కుమార్ ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,యామపుర్ సహకార సంఘం మాజీ చైర్మన్ అంకతి రాజన్న,బిజెపి సినియర్ నాయకులు గుజ్జె గంగాధర్ లు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వేములకుర్తి వార్డు సభ్యులు దోనికెన రాజేష్,బుర్రి నారయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ అఖిల్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని బర్దిపుర్ గ్రామ ఉపసర్పంచ్ భీంకర్ అఖిల్ జన్మదిన వేడుకలు గురువారం గ్రామం తోటు పలు గ్రామలలో నిర్వహించారు. ఈసందర్భంగా అఖిల్ తో కేక్ కోయించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం సాగర్, నాయకులు తలరి అనంద్,మహమ్మద్ సికిందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 12 :** అంగన్వాడీ టీచర్లు ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ మెట్పల్లి పట్టణంలో గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు విన్నపాలు చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ టీచర్లుగా గుర్తించి, నెలకు కనీస వేతనం 26 వేలు అందించాలి. పదవీ విరమణ పొందిన టీచర్లకు, ఆయాలకు తగిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి. అర్హత కలిగిన టీచర్లకు వెంటనే సూపర్వైజర్లుగా పదోన్నతి కల్పించాలి. గతంలో నిర్వహించిన 24 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాన్ని వెంటనే విడుదల చేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి మెమో చార్జీలను పెంచాలి. బస్ డిపో నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో అంగన్వాడీలు తమ హక్కుల కోసం నినదించారు. ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# ఓసిల మహా ధర్నాకు మద్దతివ్వండి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందించిన పోలాడి రామారావు**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 12 :** ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23న ఢిల్లీలో జాతీయ స్థాయి ఓసిల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నాకు మద్దతు తెలపాలని గురువారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డిని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల



సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసిలకు తీవ్ర అన్యాయం జరిగి అవకాశాలు కోల్పోయారన్నారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరు పేద ఓసిలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జనరల్ స్థానాల్లో సైతం ఓసిలు తట్టుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలో 16డివిజన్లు జనరల్ కేటగిరీకి రిజర్వు కాగా 12చోట్ల ఓసిలు పోటీ చేయలేక పోయారన్నారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసిలకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి చేయూతనిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తే వాటిపైనా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషనన్ను ఏర్పాటు చేయాలని రామారావు డిమాండ్ చేశారు.

## ఘనంగా అంబటి మల్లన్న పట్నాలు



**చురకలు విలేకరి,ఎండపల్లి, ఫిబ్రవరి 12 :** ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి గ్రామంలో శ్రీ అంబటి మల్లన్న స్వామి పట్నాల మహోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ ఉత్సవంలో పట్నాలు, అగ్నిగుండాల కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి స్వామివారికి బోనాలు సమర్పించే సంప్రదాయం కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి సహా పలువురు సర్పంచ్‌లు,నాయకులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బాలసాని శారద మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పసుపు బండారి,డమరుక నాదాలతో భక్తి వాతావరణంలో నిండిపోయింది.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

**-జగిత్యాలలో కార్మికుల భారీ ర్యాలీ**

**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 12 :** దేశవ్యాప్త సమ్మె బాగంగా కార్మికులు, రైతులు, వివిధ రంగాల ఉద్యోగులు పాల్గొని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం కార్మికులు టౌన్ హాల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ,అంగన్వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన పథకం,గ్రామ పంచాయతీ వర్కర్స్, వీఓఏ,ఆర్పీ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు,కొత్త లేబర్ కోడ్‌ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిరసిస్తూ 10 ప్రధాన కార్మిక సంఘాల పిలుపు మేరకు జిల్లాలో గురువారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె నినాదాలతో హోరెత్తింది. జగిత్యాలతో పాటు కోరుట్ల, మెట్పల్లిలో కార్మికులు, కర్షకులు భారీ ర్యాలీలు నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన 4 కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,ప్రైవేటీకరణ ఆపాలని, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని,పది ప్రధాన కార్మిక సంఘాలు, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు,మెడికల్,సెల్స్ రిప్రజెంటిటివ్స్, రైతులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు పెన్షనర్ల సంఘీభావం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 12 :** 1వ సెప్టెంబర్ 2004 నుంచి ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగ, పెన్షనర్ల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం,పూసాల అశోక్ రావు, వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబు,నాయిని సంజీవ రావు,విఠల్, గంగాధర్ పబ్బా శివానందం, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామములో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి గురువారం గ్రామసర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ భూమిపూజ చేశారు. దామోదర రావు రాజ్యసభ నిధుల నుండి 5లక్షలు మంజూరు ఇప్పించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసన సభ్యులు కె టీ రామారావుకు కమ్యూనిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డు రాజువార్డు మెంబర్స్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుల సంఘం పెద్దమనుషులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**-ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు,సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్,ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాలలో మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ధర్మపురి సీఐ



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో గోదావరి, శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయానికి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి గురువారం స్థానిక పోలీసులతో కలిసి భద్రత ఏర్పాట్ల విషయంలో కోటిలింగాల పరిసరాలను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టాలనిసూచించారు. ఆలయంలో దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు,గోదావరి స్నానఘట్టాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ, రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్‌కు ఇబ్బందులు కలగకుండ తగుచర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్,ధర్మపురి ఎస్సై మహేష్,సర్పంచ్ పర్షకోటయ్య,ఈవో కాంతారెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు,పూజారులు పాల్గొన్నారు.

# చట్టాలను రక్షించుకుందాం..!హక్కులను కాపాడుకుందాం

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**




**చురకలు ప్రతినిధి,వరంగల్, ఫిబ్రవరి 12 :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు.జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు కార్మికసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రక్షించుకుందామని, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను టీడబ్ల్యూజేఎఫ్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. కార్మికవ్యతిరేక,కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసేవరకు జాతీయ కార్మిక సంఘాలతో ఐక్యంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు.జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను కేంద్రం అమలు చేయడం లేదని ఆరోపించారు.ఉన్న చట్టాన్ని కోడ్‌లుగా మార్చి పాత్రికేయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు.కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్,జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్,మచ్చిక వెంకటేశ్వర్లు,నాయకులు గుర్రాల శ్రీనివాస్,బండారిబాబు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ని సన్మానించిన కొండూరి గాంధీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ గురువారం శాలువా కప్పి సన్మానించారు,సర్పంచితో పాటు గ్రామ ఉప సర్పంచ్ నవీన్‌కుమార్ వార్డు సభ్యులు మాజీ ఎంపీపీ నర్ర అంజిరెడ్డి,రాజిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల ఏరివేతకు విరాళాల వెల్లువ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కోతులను ఎరివేయడానికి రైతు చర్చ మండలి తరపున 50 వేల రూపాయల నగదును రైతు చర్చ మండలి అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి గురువారం ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింహులకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు.మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో పాటు గ్రామస్తులపైకోతులు దాడులకు ఎగబడడంతో పలువురు దాడులకు గురి అవుతూ ఇబ్బందుల పాలవుతున్నారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఇంటిలో కోతులు వారి తల్లి రామవ్వపై దాడి చేశాయి దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది,ఆమెను వెంటనే స్థానికులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికీ చికిత్స కోసం తరలించి వైద్యం అందించారు.అదేవిధంగా పలువురిపై కోతులు దాడులకు దిగుతుండడంతో సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఇటీవల గ్రామపంచాయతీ ఆవరణలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కోతుల ఏరివేతకు ప్రతి ఇంటికి 250 రూపాయల చొప్పున ఇవ్వాలని తీర్మానించారు. అందులో భాగంగా రైతు చర్చా మండలి తరపున అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి,50వేల నగదును అందజేయగా అంబేద్కర్ నగర్‌కు చెందిన మాదిగ సంక్షేమసంఘం తరపున మాదిగ సంక్షేమసంఘం అధ్యక్షులు కర్రోళ్ళ ఎల్లయ్య 50వేల రూపాయల నగదును ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులుకు గురువారం అందజేశారు.అక్కడ గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ కటుకం రామచంద్రం, మాదిగ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎరుపుల హనుమయ్య, ఎలగందుల బాబు,వార్డు సభ్యులు అంగూరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వేములవాడకు మహిళా భక్తుల పాదయాత్ర



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామం నుండి గురువారం మహిళా భక్తులు వేములవాడకు పాదయాత్ర చేపట్టారు మహాశివరాత్రి సందర్భంగా 20 మంది మహిళా భక్తులు నారాయణపూర్ లోని శివాలయం నుండి 30 కిలోమీటర్లు కాలినడకన నడిచి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవాలని తపనతో ఈ పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు గ్రామస్తులకు ఆ స్వామివారి ఆశీస్సులు అందే విధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేస్తామని అన్నారు గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి ఈ యాత్రను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్ వాడి భవనానికి

# భూమి పూజ చేసిన ప్రజాప్రతినిధులు

**-మరో రెండు అదనపు తరగతి గదులు మంజూరు చేయిస్తాం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్ పేట ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు శిథిల అవస్థలో ఉన్నందున రెండు అదనపు తరగతిగదులు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగంతో సర్పంచ్ ఎలగందుల నర్సింలు కలిసి గురువారం భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ కిషన్ దాస్ పేట ప్రభుత్వ పాఠశాలలో గదులు శిథిలవస్తులు ఉన్నందున రెండు అదనపు గదులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు,ఈజీఎస్ 12 లక్షల నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,వార్డు సభ్యులు అంగూరి ప్రవీణ్ దొనుకుల చంద్రం శ్యామమంజుల కొత్త చెన్నయ్య, బాలకృష్ణ గౌడ్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నేవూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ భాయ్ శనిగరం బాలరాజు నంది కిషన్ మేగి నరసయ్య మెండే శ్రీనివాస్ యాదవ్,గాజుల దాసు,మల్లేశం యాదవ్ గంట బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ పై

# కాంగ్రెస్ జెండాపై ఎగురవేస్తాం

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 12 :** పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళి ని ఎమ్మెల్యే విజయ రమణారావు ఈరోజు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులు, నాయకుల తో కలిసి సమీక్షించారు. శుక్రవారం రోజున జరిగే కౌంటింగ్ సందర్భంగా తీసుకునే జాగ్రత్తల గురించి నాయకులు, కార్యకర్తలకు పలు కీలక, సూచనలు సలహాలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మున్సిపల్ లోని 36 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని పేర్కొన్నారు. దాదాపు 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఇన్చార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లోనూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరింతగా ప్రజల మన్ననలను పొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు సర్పంచ్ లు,ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. .

# అటవీశాఖ నోడల్ ఆఫీసర్ పర్యటన

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 12 :** సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ సి.శరవణన్ (ఐ.ఎఫ్.ఎస్) పర్యటించారు.వారికి ముందుగా రామగిరి అతిథిగృహము నందు ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్,రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాక్రిష్ణలు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలోని



రామకృష్ణా పూర్ ఉపరితల గనికోసం రామగుండం-3 ఏరియా ఓసిపి-1 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపుపై కేటాయించిన 102హెక్టార్ల (సి.ఎ.ల్యాండ్) భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ వారికి వివరాలు తెలియజేశారు.వారితోపాటు అటవీశాఖ హైదరాబాద్ నుండి విచ్చేసిన డిప్యూటీ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ డి.సంహిత, సైంటిఫిక్ ఆఫీసర్ నవీన్, సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఫర్గెన్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ (కాళేశ్వరం సర్కిల్) డాక్టర్ బి.ప్రభాకర్ (ఐఎఫ్ఎస్), డీ.ఎఫ్.ఓ. శివయ్య, ఎఫ్ఆర్ఓలు వినయ్ నాయక్, రమేష్, తోపాటు ఇతర సింగరేణి, ఫారెస్ట్రీ అధికారులు ఉన్నారు.

## ఉగాది పురస్కారాలకు 2026 దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 12 :** ఉగాదిపర్వదినం పురస్కరించుకొని, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ,(వి.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అందించే ఉగాది పురస్కారాల కోసం ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకులు,కవులు,కళాకారులు, పురహితులు, విద్య, వైద్య రంగం, సాహిత్యం, సంగీతం,నృత్యం, చిత్రలేఖనం,శిల్పం, జానపదం, మిమిక్రి, ఇంద్రజాలం, హరికథ, బుర్రకథ, కోలాటం మొదలైన అంశాలతో పాటూ తదితర సేవా రంగాలకు కూడా వారికి ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందిఅని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఆసక్తి గలవారు పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 8977748838 నంబర్‌ను సంప్రదించాలని.డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.

# కార్మికుల వ్యతిరేక ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం

**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 12 :**

దేశవ్యాప్త కార్మిక సంఘా ల ఆధ్వర్యంలోసార్వత్రిక సమ్మె వీణవంక మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నంత పాఠశాల నుండి వీణవంక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సం.. కాలం లో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు వచ్చింది. అదేవిధంగా దశాబ్ద కాలంలో కాలంగా కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చింది.ఈ చర్యలు భారత రాజ్యాంగం విరుద్ధమైనది కోడ్స్ అమలు జరుగుతే కార్మిక ఉద్యోగ సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుంది.ఉద్యోగ, ఉపాధి భద్రత కోల్పోతారు కార్మిక శాఖ కూడా నీర్వీర్యం చేయబడతారు.పోరాడి సాధించుకున్న 29చట్టాలను యధావిధి గా కొనసాగించాలని పనిభారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చొప్పరి శ్రీనివాస్, మహంకాళి కొమురయ్య, దాసారపు శంకర్,కండే సదయ్య,మంత్రి రవి,యార రమేష్,రమేష్ చొప్పరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 50%రాయితీపై వ్యవసాయ పనిముట్లు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 12 :** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 50% రాయితీ పై వ్యవసాయ పనిముట్లను రైతులకు ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర గురువారం రైతులకు అందజేశారు.వ్యవసాయశాఖ ద్వారా వచ్చిన రోటావేటర్స్-2 కేజీవీల్స్ -1,కల్టీవెటర్స్-1, తైవాన్ స్ప్రేయర్స్ -2,ను గురువారం బొప్పాపూర్ గ్రామ రైతువేదిక వద్ద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ గుండాడీ రాంరెడ్డి మండల వ్యవసాయ అధికారీ రాజశేఖర్ .వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీశైలం వెంకటేష్ ముకుందకుమార్ లబ్ధిదారులు, మండల,గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రాజన్నపేటలో అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు

**-అమ్మకాలను నిలిపివేయాలని సిఐకి వినతి పత్రం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వెంటనే అమ్మకాలను నిలిపివేయాలని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్



సిఐ శ్రీనివాస్‌కు రాజన్నపేట గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ధ్యాప దేవయ్య గురువారం అంద జేశారు.ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించు కోవటం లేదని ఇప్పటికైనా రెండవ వార్డులో రెండు మద్యం దుకాణాలు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అమ్ముతున్నారని దీనివల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుందని దీనివల్ల గ్రామంలో యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశంతో పాటు తప్పుదారి పట్టె అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత ఎక్సైజ్ అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రభుత్వపద్ధతి ప్రకారం గ్రామాలలో మద్యం దుకాణాలను ఉండకుండా చూడాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌కు అందజేశారు.

## పీర్ల మసీదు ప్రాంతంలో పంప్‌సెట్‌ను ప్రారంభించిన సర్పంచ్ " కొండ "



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని పీర్ల మసీదు ప్రాంతంలో పంప్‌సెట్‌ను గురువారం సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ గ్రామ పంచాయతీ నిధులతో సింగిల్ ఫేజ్ పంప్‌లైన్ ఏర్పాటు చేసి,పంప్‌సెట్‌ను ప్రారంభించారు.వేసవి కాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఉండాలని ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ వార్డు సభ్యులు సతీష్ యాదవ్, మల్లేష్ యాదవ్, రామచంద్రం, హరీష్, పర్శ గౌడ్,అరుణజ్యోతి నాయకులు వెంకటేష్ రెడ్డి, సతీష్, అశోక్, నర్సయ్య, మురళి,రాజు,నాగరాజు,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

# కోతులను తరిమికొట్టేందుకు ప్రకాష్ వినూత్న ప్రయత్నం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో గొరిల్లా వేషధారణతో కోతులను ఐదవవార్డ్ మెంబర్ ప్రకాష్ వినూత్న ప్రయత్నంతో కోతులను తరిమికొట్టాడు వార్డ్ లోని ప్రజలు కోతులతో తీవ్ర భయభ్రాంతులకు ఇబ్బందులకు గురి కావడంతో స్వయంగా ఐదో వార్డ్ మెంబర్ వార్డు ప్రజలతో కలిసి ఈ కార్యక్రమం మొదలుపెట్టారు.స్వయంగా తను గొరిల్లా వేషా దారానలో కోతులను తరిమే కార్యక్రమం చేపట్టారు. వారితోపాటు వార్డు లోనీ పలువురు



ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఒక వారం రోజులు చేయడం ద్వారా గ్రామంలో నుంచి కోతులను నిర్మూలించవచ్చని అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా ఐదో వార్డ్ మెంబర్ ప్రకాష్,ని పలువురు వార్డు సభ్యులు



గ్రామ ప్రజలు అభినందించారు,

# ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదు

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**
**-కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని)ఫిబ్రవరి 12 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లిజోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్,మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి,బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం, బయటి ప్రాంగణం మరియు వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మరియు వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి,అనధికార వాహనాలు మరియు వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 144సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు. ప్రజలు మరియు రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రం లోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు, లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లులోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణా సంచా మరియు డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. అధికారులు,పోలీసులు,ఏజెంట్లకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన భద్రతా బలగాలు:**

**డీసీపీలు :** 02,**అడిషనల్ డీసీపీ:** 01,**ఏసీపీలు:** 07,**సీఐలు:** 33,**ఎస్ఐలు:** 96,**ఏఎస్ఐలు / హెడ్ కానిస్టేబుళ్లు:** 149,**కానిస్టేబుళ్లు:** 518 హోంగార్డులు: 113,స్పెషల్ పార్టీ, ఆర్మ్ సిబ్బంది: 158, మొత్తం సుమారు 1075 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# రేపటి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**-ఉదయం 08.00 గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**-ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు**
**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
**-సిరిసిల్ల, వేములవాడలోని సినారె కళామందిరంలో కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం చేయగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. వేములవాడ సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో సినారె కళామందిరాల్లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచామని, ఇప్పటికే ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి ఏర్పాట్లు పరిశీలించామని వివరించారు. శుక్రవారం ఉదయం 08.00 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారని వివరించారు. ఒక్కో వార్డుకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, మూడు టేబుల్ లకు కలిపి ఒక ఆర్ఓ, ఏఆర్ఓ ఉంటారని వెల్లడించారు. సిరిసిల్లలో మొత్తం 39మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,78మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు. వేములవాడ లో మొత్తం 28మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,56మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమిం చామని తెలిపారు. అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు గెజిటెడ్ అధికారులను నియమించామని పేర్కొన్నారు. పరిశీలనలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు శ్రీనివాసాచారి, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

**-ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 BNSS (144 సెక్షన్ అమలు),విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సిరిసిల్ల, వేములవాడలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ కేంద్రాల వద్ద 250 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత నిర్వహిస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 దీచీూా (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం, డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టపాకాయలు కాల్చడం, భారీగా గుంపులు, గుంపులుగా గుమి కూడటం, ఫంక్షన్ హాల్స్‌లో సమావేశాలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



**చురకలు విలేకరి,మల్లాపూర్,ఫిబ్రవరి 12 :** రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం మల్లాపూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ గ్రామానికి చెందిన నాగరాజు-గౌతమి దంపతులు కుమారుడు వేదంథ్ (04)తో కలిసి వాల్గొండ గ్రామానికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో నడికూడా గ్రామం వద్ద ఆటో దిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని ద్విచక్ర వాహనం మోగిలిపేట వైపు నుంచి అతివేగంగా వచ్చి వేదాంథ్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన బాబును ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగా పూర్తి వివరాలు పోలీసులు తెలియజేయాల్సి ఉంది.

## భక్తులకు అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు

**-ధర్మపురి సీఐ రాంనర్సింహా రెడ్డి**



**చురకలు విలేకరి,వెల్గటూర్,ఫిబ్రవరి 12 :** మహాశివరాత్రి సందర్భంగా వెల్గటూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పోలీసు అధికారులు,సిబ్బందితో కలసి జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున కోటిలింగాలకు భక్తుల ఎక్కువ సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్ఐ పి.ఉదయ్ కుమార్,ధర్మపురి ఎస్ఐ జి.మహేష్, గ్రామ సర్పంచ్ పర్ష కోటయ్య,ఆలయ ఈవో కాంతారెడ్డి,ఆలయ కమిటి చైర్మన్ నరేష్, కమిటి సభ్యులు,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నటుడు జేఎస్ కన్నుమూత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 12 :** ప్రముఖ రంగస్థల, టీవీ నటులు,మాజీ సింగరేణి ఉద్యోగి,జెఎస్‌గా చిరపరిచితులైన జల్లారం సత్యనారాయణ(81) గురువారం ఉదయం స్థానిక మార్కండేయ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ,స్థానిక కళాకారులు,పలు కళాసంఘాల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, కనకం రమణయ్య,చంద్రపాల్,మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్,మేజిక్ హరి, దామెర రాజేష్ తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నటుడిగా కళా రంగంలో ఆయన చూపిన ప్రతిభ,ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు

**-రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు**

**-అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**చురకలు ప్రతినిధి,(కమాన్ పూర్)హైదరాబాద్ ఫిబ్రవరి 12 :** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక ,ముఖ్యమంత్రి సిపిఆర్వో శ్రీ జి.మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.ప్రక్రియ పారదర్శకంగా ,వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు,అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు.2.50లక్షలపైగా సర్క్యులేషన్ ఉన్న 8పత్రికలకు 6,256 కార్డులు,75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001నుంచి 75వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30పత్రికలకు 3,390,అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## కొత్తగట్టు “మత్స్య గిరీంద్రుని” జాతర ఆదాయం రూ.13 లక్షలు



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టులో ప్రసిద్ధ శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి జాతరకు రూ. 13 లక్షల ఆదాయం లభించింది. హుండీ లెక్కింపును గురువారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన పరిశీలకులు ఫై సత్యనారాయణ సమక్షంలో నిర్వహించారు. జనవరి 29 నుండి ఫిబ్రవరి 8 వరకు వచ్చిన ఆదాయం వివరాలు వెల్లడించారు. ఇందులో వేలం ద్వారా రూ.6.60 లక్షలు, టికెట్ల ద్వారా రూ.2.35 లక్షలు, హుండీ ద్వారా 4.48 లక్షలు లభించాయి.అలాగే మిశ్రమ వెండి 90 గ్రాములు,మిశ్రమ బంగారం 4 గ్రాములు లభించాయి.

**బ్రహ్మోత్సవాలు విజయవంతం**

కొత్తగట్టులో ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు జాతర విజయవంతం అయ్యాయని ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి తెలిపారు.గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ఏడాది జాతరకు,బ్రహ్మోత్సవాలకు,కల్యాణోత్సవానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారని,ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు,రాజగోపురం నిర్మాణం కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. జాతర విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన భక్తులకు ఆలయ కమిటీకి,సిబ్బంది, ఉద్యోగులకు, అర్చక బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, ప్రధాన అర్చకులు శేషం మురళిధరాచార్యులు,శేషం మాధవాచార్యులు, డైరెక్టర్లు రామగిరి తిరుమల, సంపత్, ఉద్యోగులు నల్ల జితేందర్ రెడ్డి, పబ్బు అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలున్ని చితికబాదిన సంఘటనపై విచారణ జరిపిన డిడబ్ల్యూఓ,సిడిపివో,తహసిల్దార్



**-ఎస్సై రాహుల్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ రాణి బాలున్ని చితకబాదినట్లు వచ్చిన ఆరోపణలపై సిరిసిల్ల డిడబ్ల్యూఓ లక్ష్మీరాజంసిడిపిఓ ఉమారాణి తహసీల్దార్ సుజాత ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి,సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ జిల్లా అధ్యక్షులు లాల్ మొహమ్మద్ గురువారం వేరువేరుగా విచారణలు జరిపారు,వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి లక్ష్మివిజయ్ కుమార్‌లు తమ కుమారుడు కొంపెల్లి విధ్వాన్స్(3)ను అంగన్వాడీ టీచర్ రాణి అకారణంగా కొట్టిందని ఆమే పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సై రాహుల్ రెడ్డికి బుధవారం ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం వెంకటాపూర్ వెళ్లి విచారణ జరిపారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీడబ్ల్యూఓ లక్ష్మీరాజ్యం సిడిపిఓ ఉమారాణి తహసిల్దార్ సుజాత ఆర్ఐ శ్రవణ్‌కుమార్,గురువారం వెంకటపురం గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. బాలుని చితకబాది గాయపరిచిన అంగన్వాడీ టీచర్ రాణిపై విచారణ జరిపి సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బాలునికి చికిత్స కోసం అయిన ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాల్ మొహమ్మద్ డిమాండ్ చేశారు. ఆయనతో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ సభ్యులు ప్రభాకర్ ముదిరాజ్

## ప్రజాస్వామ్యమా.. క్షమించు!!



**-పట్టపగలే డబ్బు మద్యం పంపిణీ**

**-పట్టించుకోని అధికారులు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి)**

రాజకీయ నేతలు పంద్రాగష్టు రోజు,ఛెబ్బీస్ జనవరి రోజు, మహాత్ముల జయంతులకు, వర్ధంతుల సందర్భంలో వారి విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించి ఉపన్యాసాలు దంచుతుంటారు.. మనది గొప్ప ప్రజాస్వామ్య దేశమని. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి.ఇక్కడ సామాన్యునికి స్థానం లేదు. సామాన్యుడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. డబ్బులు నీళ్లలా ఖర్చు చేయనిదే ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. కానీ ఇది చేదునిజం. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టపగలే ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. విచ్చలవిడిగా మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు, డబ్బులు, మందు, గిఫ్టులు పంపిణీ చేసారు. ఎన్నికల అధికారులు చోద్యం చేశారనే విమర్శలు వస్తున్నాయి. ఎక్కడా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు ఎన్నికలను పర్యవేక్షించినట్లుగా అనిపించలేదు. యథారాజా.. తథా ప్రజా అన్నట్లుగా ఓటర్లుకూడా ఉన్నట్లుగా కన్పించింది. చివరకు పోలింగ్ బూతుల సమీపంలో కూడా నగదు పంపిణీ జరిగింది. పేరుకే మద్యం దుకాణాలు బంద్ కానీ.. ఎక్కడపడితే అక్కడ మద్యం దొరికిందనే విమర్శలు వచ్చాయి. బుధవారం ఎన్నికలు జరగ్గా.. మంగళవారం రాత్రి కోట్లాది రూపాయలు పంపిణీ జరిగింది. కొందరు ఓటర్లు డబ్బులకోసం తలుపులు తెరిచి ఇళ్లముందు కూర్చుని మరీ ఎదురు చూసారు. కొందరు ఆర్థికంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు కూడా డబ్బుల కోసం ఎదురుచూడడం కనిపించింది. అభ్యర్థులకు ఫోన్ చేసి ఫోన్ పే లో డబ్బులు కొట్టించుకున్నవాళ్ళు కూడా ఉన్నారు. ఇంకా ఎవరైనా వస్తారేమో? ఇస్తారేమో? అన్నట్టుగా చాలా ఎదురు చూసారు. అందరు అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్నారు. కానీ ఓటు మాత్రం ఎటేశారో తెలియదు. ఒక్కో అభ్యర్థి కనీసం రూ.20 లక్షల నుండి రూ.50 లక్షల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం.ఈ కౌన్సిలర్ పదవికి ఎందుకు ఇంత మోజు?అన్ని డబ్బులు వచ్చే ఐదేళ్ళలో సంపాదిస్తారా? అన్నది ప్రశ్నార్థకమే. కొందరు సమాజంలో పేరున్న, ఆర్థికంగా బలంగా వ్యక్తులు గుర్తింపు కోసం పోటీ చేస్తున్నారు.. కానీ కొందరు లక్షలు అప్పులు తెచ్చి ఎన్నికల పేరిట ఖర్చు చేస్తున్నారు. ఓడిపోతే పరిస్థితి ఏమిటి? ఆర్థికంగా కోలుకోగలరా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రాజకీయాలు కొందరికి క్రేజ్ గా మారాయి. గెలిచిన అభ్యర్థులు కొందరు సిన్సియర్గా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుండగా.. మరికొందరు కౌన్సిలర్ పోస్టును అదాయ వనరుగా చూస్తున్నారు. కాంట్రాక్టులు చేయడం, పైరవీలు చేయడం, ఇళ్ల అనుమతులకు డబ్బులు వసూలు చేయడం లాంటివి చేసి ఆ పదవికి మచ్చ తెస్తున్నారు. టికెట్లు ఇచ్చే సందర్భంగా ఆయా పార్టీల నేతలు “ఎన్ని డబ్బులు పెట్టుకుంటారు?“ అని అడిగి మరీ టికెట్లు ఇచ్చాయి. “మా వల్ల కాదు“ అన్నవారిని పక్కనబెట్టేశారు. గతంలో ఇంత దిగజారే విధంగా పరిస్థితులు లేవని, కానీ ప్రస్తుతం ఎన్నికల డబ్బులు ఇవ్వడం తీసుకోవడం బహిరంగ సత్యంగా మారిందని పలువురు చెప్తున్నారు. ఇప్పుడే ఈ విధంగా పరిస్థితులు ఉంటే.. రాబోయే కాలంలో మరింత దిగజారుతాయని, ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పులా మారుతుందని, ప్రజాస్వామ్యవాదులు, ఉన్నత విద్యావంతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజల్లో మార్పు రావారాలని, రాజకీయ, బ్యూరోక్రసీ అవినీతి తగ్గాలని, ప్రతి ఒక్కరిలో బాధ్యత పెరగాలని, ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు బాధ్యతాయుతమైన పాలన అందించాలని వారంటున్నారు.